ఆంధ్రభూమి వివిధవార్షికసంచిక

ఆదివారం 15-2-1976

గుడిసెలు కాలిపోతున్నై

ఆధునికాంధ్ర సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్న మహాకవులలో పద్మశ్రీ శ్రీ బోయి: భీమన్నగారొకరు. అనేక పద్య గద్యగేయ కావ్యాలను రమ్యంగారనహృదయ-రంజకంగా రచించిన సాహితీ స్రష్టలు వారు. నవ్యాంధ్ర సాహిత్యంలో వచ్చిన భావకవిత్వ, అభ్యుదయ కవిత్వాది యుగాల ఉద్యమాల పరిణామాన్ని గమనిస్తూనే అన్నిటికి అతీతంగా నిలుస్తూ ప్రతిభా మౌలికతలతో తమదైన ఒక వైశిష్ట్యాన్ని, ఒక తద్రమైన ముద్రను వెలయిస్తూ దాదాపు ఒక అర్ధశతాబ్దిగా విశ్వజనీన దృక్పథంతో కవితావ్యవ్యాసాన్ని సాగిస్తున్న విశిష్ట వికర్తకులు శ్రీ భీమన్నగారు శ్రీ భీమన్నగారి "గుడిసెలు కాలిపోతున్నై" అనే గద్యకవితా సంపుటికి 1976 కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ప్రస్తుతం అగ్రగణ్య వైశిష్ట్యాన్ని అందలి కవితా వైభవాన్ని సందర్శించటమే ఈ వాళసలక్ష్యం.

"గుడిసెలు కాలిపోతున్నై" గద్య గద్య కావ్యంలో మొత్తం, యాభైయ్యేడు అందికలున్నాయి. ఇవన్నీ- 'గుడిసెలు కాలిపోతున్నై', 'ఆమ్మో దున్నబడు, 'పాపం ప్రజలు' 'మారని బాధు' టుమ్రీలు అనే ఐదు భాగాలుగా విభజింపబడ్డాయి. వీటన్నింటిలో 'గుడిసెలు కాలిపోతున్నై అనే మొట్టమొదటి కవిత పేరు మీదుగా ఈ గ్రంథంపెట్టబడింది. 1973లో ప్రచురితమైన ఈ కావ్యంలోని కవితలన్నీ అంతకు ముందటి 4-5 సంవత్సర కాలంలో ఆకాశవాణిద్వారా కవి సమ్మేళనాల ద్వారా ప్రసార ప్రచార భాగ్యాన్నందుకున్నవే. సాంఘిక, రాజకీయ, మత సంబంధ విషయాలు ఈ రచనల్లోని వస్తువు. "జిజ్ఞాసను, జ్ఞానపిపాసను, విశ్వజనీనైక దృష్టిని. మానవతాద్వతను ఎదిగే బాల మనస్సులలో ప్రజ్వలింపజేయ్యడమే నా ఏ రచనకైనా లక్ష్యం" అని శ్రీ భీమన్నగారు

తిరుమల శ్రీనివాసాచార్యులు

"దండోరా" అనే పేరుతో వ్రాసిన తమ వివుల కావ్య పీఠికలోని మాటలే ఈ కావ్య లక్ష్యాన్ని దాని ప్రయోజనాన్ని వ్యక్తం చేస్తున్నై. గుడిసెలు కాలిపోతున్నై. అన్న ఈ కావ్యం-మొట్టమొదటి సారిగా గుడిసెలకొక వ్యక్తిత్వం కల్పించి, వాని శక్తిని పెంచి, వజ్రసేవే పరమత ఎన్నగా భావించి జీవించే కార్మిక నాయకులు శ్రీ జి. వెంకటస్వామిగారికి అంకితం కావటం ఎంతో సహజంగా సార్థకంగా ఉంది.

శ్రీ భీమన్నగారి ఈ సంపుటిలోని రచనల్లో సమకాలీన సమాజంలోని సర్వరంగాలూ, అందలి భిన్న భిన్న అంతరంగాలూ సుస్పష్టరేఖలతో కనిపిస్తాయి. ప్రజాస్వామ్యం, సోషలిజం, ఈనాటి సాంఘిక దుస్థితి, పోట్లగతి, నాయకులరీతి, విద్యార్థుల పరిస్థితి, అధ్యాపకుల సంగతి, ఉద్యోగుల మతి - ఒక్కటేమిటి! అనేక అద్దంలోవలె అగుపిస్తాయి ఆ యా రంగులలో శ్రీ భీమన్న ఒక విలక్షణమైన వైతాళికుడు. అందుకే ఈ రచనలన్నింటిలోనూ హృదయాలను కదలించి ముందుకు నడిపే ఒక ప్రజోదం అంతర్వాహినిగా ప్రవహిస్తుంది.

ప్రతి సంవత్సరమూ పేదలైన హరిజనుల గుడిసెలు కాలిపోతుంటై అని చెబ్తుతూ, కాలిపోయిన ఈ గుడిసెలు మళ్ళీ రావడానికిగల కారణాన్ని వ్యంగ్యంగా ఇలా అంటారు. "అదే మన ధర్మంలోని రహస్యం - ధర్మసంస్థాపనార్థం- ఈ గుడిసెలు- మళ్ళీ మళ్ళీ అవతరిస్తుంటై". నిజానికి మన ధర్మంలోని రహస్యం ఇదికాదు. మరి యేమిటంటే- ఇది మన స్వార్థంలోని రహస్యమనీ- మన ఎర పీడనా పరాయణత్వానికి ప్రత్యక్ష విదర్శనమనీ ఇందలి భావం. ఇలా "ఈ నీవ వలయం సాగరం ఎంతవరకు" అంటే ... "రహస్యం గుడిసెల వాళ్లకు తెలిసే వరకు" అని అంటారు. ఇప్పుడది తెలిసిపోయింది. అందుకే ఇక గుడిసెలు గుడిసెలుగా ఉండవనీ. ఆ గుడిసెలు కళ్లు తెరిచి చైతన్యంతో ప్రగతి వైపు నడుస్తున్నవనీ. చెవుతూ వాటికి ఉజ్వల భవిష్యత్తు ఉందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసినారు ఆయా బోట్ల శ్రీ భీమన్నగారు.

భక్తి నుండి, మతం నుండి, దేవుడి నుండి, కర్మ సిద్ధాంతం నుండి మానవులు విముక్తులైనప్పుడే ఈ సమాజం ప్రగతి దిశకు మరలుతుందని శ్రీ భీమన్నగారి గాఢాభిప్రాయం. వారు ఇలా అనడానికి కారణం పై మూడింటిని వంచకులు తమ స్వార్థం కోసం, తోటి మానవులను తొక్కివేయడం కోసం వాడుకున్నారు- వాడుకుంటున్నారు. వాని మిషతో అనయవంచకులు పోదదులను ఎదుగనివ్వలేదు. ఇది చరిత్ర ఋజువు చేసిన చేస్తున్న సత్యం. అందుకే శ్రీ భీమన్న నీటి నుండి విముక్తి కమ్మని జనానీ కాన్ని ముఖ్యంగా యువలోకాన్ని ఉద్బోధిస్తున్నారు. దేవుడూ భక్తి భజనలూ అనవసరమన్నంత మాత్రాన భీమన్నగారు నాస్తికులని అనుకోవడానికి ఆస్కారం అవంత కూడా లేదు. విశ్వ చైతన్య శక్తిలో, శాశ్వత పరబ్రహ్మతత్త్వంలో వారికి ప్రగాఢ విశ్వాసం ఉన్నది. వారి ఏ రచనలు చూచినా ఈ విషయం హృదయ

(మిగతా 4వ పేజీలో



సింగూరు ప్రాజెక్టు స్థలాన్ని చూడవచ్చు. మంజీరా నీటి సరఫరా పథకం. తమ్మపూల్ ఆనకట్ట (బాణం గుర్తులు) చివరకు నిజాంసాగర్ ప్రాజెక్టును కూడా చూడవచ్చు.

బహుళార్థ పథకం సింగూరు ప్రాజెక్టు

హైదరాబాద్‌కుమీరు వంద కిలోమీటర్ల దూరంలో మెదక్ జిల్లాలోని అందోల్ తాలూకాలో సింగూర్ గ్రామంవద్ద మంజీరా నదికి నిర్మించనున్న సింగూర్ ప్రాజెక్టుకు కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ ఈ నెల 15న (ఆదివారం) సాయంత్రం 4 గంటలకు శంకుస్థాపన చేయనుండడం రాష్ట్ర ప్రజలందరికీ ముదావహమైన విషయం.

మన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు ఈ పథకం అధ్యక్షత వహించనుండడం, ఆయన గోదావరి జలాల వివాదం పరిష్కారానికై పడుయత్నంతో బహు నేర్పుగా చేసిన కృషి దృష్ట్యా బహుదా ప్రశంసనీయం.

ముందు ముందు హైదరాబాద్, సికిందరాబాద్ నగర పౌరులకు నీటి ఎద్దడి కలుగకుండా రక్షించడానికి, నిజాంసాగర్ ఆయకట్టు రైతులకు నీటి పారుదలకొరత లేకుండా చేయడానికి ఈ ప్రాజెక్టు ఎంతగానో తోడ్పడుతుందనడంలో సందేహంలేదు.

మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలోని బాలహూట్ పర్వతాల్లో ఉద్భవించి ఆ రాష్ట్రంలోని బీడ్, ఉస్మానాబాద్ నాందేడ్ జిల్లాలు, కర్ణాటకలోని బీదర్ జిల్లా, మన రాష్ట్రంలోని మెదక్, నిజామాబాద్ జిల్లాలగుండా సుమారు 450 మైళ్ళు ప్రవహించి అదిలాబాద్ జిల్లాలో బాపర వద్ద గోదావరి నదిలో కలసిపోయే మంజీరా నదికి మెదక్ జిల్లాలోని సింగూర్ వద్ద ప్రాజెక్టు నిర్మించడానికి గోదావరి ప్రాంత రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒరిస్సాలతో ఒప్పందం కుదరడంతో సింగూరు ప్రాజెక్టు నిర్మాణానికి గల ఆటంకాలన్నీ తొలగిపోయాయి.

ఈ ఒప్పందంప్రకారం సింగూర్ రిజర్వాయర్‌ను 30 శతకోటి ఘనపుటడుగుల వరకు మితికి నిర్మించాల్సి ఉంటుంది. దానిలో 10 శత కోటి ఘనపుటడుగులనీరు ఎల్లవ్వుడూనిలువ ఉండేట్లు, 20 శతకోటిఘనపుటడుగుల నీటిని హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో మంచినీటి సరఫరాకు, నిజాంసాగర్ ఆయకట్టుగ్రామాలకునీటి పారుదల సౌకర్యానికి వినియోగించగలిగేట్లుగా ఈ ప్రాజెక్టునునిర్మిస్తారు.

ప్రాజెక్టు ఆవశ్యకత

మంజీరానదిమండి నిజాంసాగర్‌కు నీరుపట్టేప్రాంతంలో మరెక్కడాలేని వింతప్రకృతివల్ల ఒంగ్రుమట్టిహెచ్చుగా

—ఎం. నారాయణరెడ్డి,
ఎం. ఎల్. ఎ.
అధ్యక్షుడు, రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్.

నీటిలో కలిసివచ్చి నిజాంసాగర్‌లో మేట ఏర్పరుతున్నది. దీనిని నివారించడానికై మంజీరానదికి ఎగువన దేవనూరువద్ద ప్రాజెక్టు నిర్మించడం అవసరమని 1931 లోనే అప్పటి నీటి ఇంజనీర్ శ్రీ అలీ నవాజ్ జంగ్ సూచించారు.

దేవనూర్ ప్రాజెక్టును రెండవ ప్రణాళికలో చేర్చారు కాని అప్పటి హైదరాబాద్‌స్టేట్ ప్రభుత్వం అప్పటిలో పోతంపాడుప్రాజెక్టుకే ప్రాముఖ్యంఇచ్చి దేవనూరుప్రాజెక్టునునిర్లక్ష్యంచేసింది. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు అనంతరం దేవనూరు ప్రాజెక్టు ప్రాంతం కర్ణాటక రాష్ట్రానికి చెందడంవల్ల దేవనూరుప్రాజెక్టు నిర్మాణానికి కర్ణాటక అభ్యంతరం చెప్పింది. అందువల్ల ఆ ప్రాజెక్టు ప్రతిపాదన వీగిపోయింది.

నిజాంసాగర్‌ను 1 శతకోటి నిర్మించి

(మిగతా 5వ పేజీలో)

ద్రోహం

"కుమారి రవణ
పిల్లలిం యాక్సిడెంట్"
బోడ్లు చూశారు పడిగడాల మధ్యలో.

ఆడుగులు తడబడుతున్నాయి. అపోయాడు నింహాద్రి.

విశాలమయిన దారా ఇల్లు ..... వాకిట్లో ..... గ్యారేజిలో అంబాసిడరు కారు. వాకిట్లో గూర్ఖా. వరండాలో కుక్క.....

సింహాద్రి అతుగు మళ్ళీముందుకు కారు. గుండెలు దడదడలాడాయి.

మోహనకృష్ణ

ఆగారు తలెత్తిచూశాడు. వరండాలో కొకసారి వచ్చి కుక్కను ముద్దెట్టుకొని వెళ్ళిపోయింది రవణ.

ఎవరోకాదు.....తన కన్న ఆరేళ్ళు చిన్నదైన.....తన రక్తం పంచుకు పుట్టిన ముద్దుల చెల్లెలు.....

సింహాద్రికి గుండె గుక్కుకొన్నది. రవణకు విదేశాల్లో చదువులో తల్లి అయిపోయింది. తన చేతుల్లోపెట్టి మరీ పోయింది.

"ఎలా నూనుకుంటావో నిమ్మాత్రీ .....దాన్ని ఇంటిదాన్ని చేసేదాకా దాకైనంతా పీడేదా బాబూ" అని పీత్సీ ఏడ్చి ఇద్దర్నీ కావలించుకుని గుండెకు మీదపేసుకుంది.

గుక్కుకొచ్చి కళ్లనిండ నీళ్ళు కాడుతున్నాయి. కష్టం మీద ఆపుకుంటున్నాడు.

ఆ బాధ్యత తానెంతవరకు నిర్వహించాడు ?

తండ్రి లేడు. రవణకు తెలివెక్కనప్పుడే చనిపోయాడు. అప్పుడ్నుంచి తల్లి కనకమ్మ నానాబాధలుపడి కుటుంబాన్ని పోషిస్తూ వచ్చింది. చెడు తిరుగుళ్ళు తిరిగేందనే తాగుడు విలువంచువులు రానివ్వలేదు గమ్మంలోకి. కొన్నాళ్ళకి క్యాన్సరు వచ్చి తనిపోయింది.

ఇక చిక్కులేని తుంటరి అయింది. దూరపు బంధువు ఒకరు అల్లుడు లోకనంపెట్టి బంధి లాకికి చేయించుకున్నారు ఇద్దరిచేత. ఒక పూల పెడితే రెండోపూల పెట్టేవాడు కాదు. ఆ ఇబ్బందిపడిచ్చి ఆ పిడత పైకిలు పావులో మెకానిక్‌గా చేరాడు.

(మిగతా 5 వపేజీలో)

జలుబుతో అవసరంగా బాధపడటం దేనికి?
మొదటిసారిగా ఆ లక్షణాలు కనిపించగానే కోల్డారిన్ తీసుకోండి.
తుమ్ములు, కారే ముక్కు, తలబరువూ చికిత్సకోసం ప్రత్యేకంగా తయారు చేయబడిన మాత్ర.

కోల్డారిన్, బాధ కలిగించే అన్ని భాగాలకి శీఘ్రంగా ఉపశాంతిని యిస్తుంది; ఎందువల్లనంటే దీనిలోగల

- డీకంజెస్టంట్, కారే ముక్కునూ, సైనస్ వల్ల కలిగే బాధనూ నివారిస్తుంది.
- బఫర్డ్ ఏస్పిరిన్, నొప్పులను నివారిస్తుంది.
- కేఫిన్, ఉపశాంతిని కలిగిస్తుంది.
- విటమిన్ సి, రోగనిరోధకశక్తిని పెంచుతుంది.

కోల్డారిన్

UC-78 TEL

కొత్త ఆర్డినెన్సులు: పత్రికా స్వాతంత్ర్యం

వచన రాజ్యాంగ చట్టంలోని 18వ విభాగపు 352వ ఆర్టికల్ ప్రకారం (దేశ భద్రతకు, రాజకీయ సుస్థిరతకు ఆంతరంగిక ప్రమాదం ఏర్పడిన కారణంగా) దేశమంతటా 1975 జూన్ 26వ తేదీన అత్యవసర పరిస్థితి అమలులోకి వచ్చింది. విచ్ఛిన్నకర, విద్రోహశక్తుల అరాజకత్వాన్ని అరికట్టి సామాజిక జీవితంలోని అన్ని రంగాలలో వ్యవస్థాత్మకమైన, నిర్మాణాత్మకమైన, ప్రజాస్వామ్యపు ప్రాథమిక మూలాలకు అనుగుణమైన క్రమశిక్షణను నెలకొల్పడం అత్యవసర పరిస్థితి ప్రధాన ఆశయం. అందువల్లనే ఆచార్య వినోబాభావే అత్యవసర పరిస్థితిని "అనుశాసన పర్వం" అని వర్ణించారు. మన సామాజిక జీవితంలో, మన ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికారంగం కీలకమైన ప్రాధాన్యం వహిస్తున్నది. అత్యవసర పరిస్థితి అవసరానికి అనుగుణంగా సమాజంలోని అన్ని రంగాలలో క్రమశిక్షణను సాధించడానికి మొదటపత్రికారంగంలో సంయమనం, నిగ్రహం, క్రమశిక్షణ అత్యవసరమని ప్రభుత్వం భావించింది. దీని పరిణామమే సెన్సార్‌షిప్.

ఉన్నత ప్రమాణాలు

అయితే, మన పత్రికల విశ్వసనీయత్వాన్ని, బాధ్యతారహిత ప్రవర్తనను అరికట్టడానికి ఇటీవల (1975 డిసెంబర్ 13వ తేదీన) ప్రకటించిన మూడు ఆర్డినెన్స్‌ల వివరణలో కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడినట్టు అత్యవసర పరిస్థితి, సెన్సార్‌షిప్ శాశ్వతవర్ణాలు కావు. అత్యవసర పరిస్థితితోపాటు సెన్సార్‌షిప్ తొలగిపోయి వెంటనే మన పత్రికలు తిరిగి విశ్వసనీయ మార్గంలో, బాధ్యతలను విస్మరించి విహరించడానికి వీలులేదు. జాతీయ, సామాజిక ప్రయోజనాలను, రాజకీయ

గోరాశాస్త్రి

సుస్థిరతకు, ఆర్థికాభ్యుదయానికి దోహదకరంగా మన పత్రికలు భవిష్యత్తులో కూడా-అత్యవసర పరిస్థితిని, సెన్సార్‌షిప్‌ను తొలగించిన తరువాత-నిగ్రహంతో, నిర్మాణాత్మకంగా, ఉదాత్తమైన ఉన్నత ప్రమాణాలతో వ్యవహరించవలసి ఉంటుంది. ఈ ఉద్దేశంతో భారత ప్రభుత్వం ఈ మూడు ఆర్డినెన్స్‌లను రూపొందించక తప్పలేదు. ఈమూడింటిలో ఒకటి 1956వ సంవత్సరపు పార్లమెంటరీ చర్చల (ప్రచురణ విషయంలో రక్షణ) చట్టంద్వారా సంబంధించినది. ఇది వెంటనే అంటే 1975 డిసెంబర్ 13వ తేదీ నుంచే అమలులోకి వచ్చింది. రెండవది 1965 సంవత్సరపు ప్రెస్ కౌన్సిల్ చట్టం రద్దుకు సంబంధించినట్టిది. ఈ ఆర్డినెన్స్ ప్రభుత్వం నిర్ణయించిన తేదీ నుంచి అమలులోనికి వస్తుంది. ఆ క్షణాన ప్రెస్‌కౌన్సిల్ రద్దవుతుంది. ఇక మూడవది అభ్యంతరకర విషయాల ప్రచురణను నిరోధించడానికి ఉద్దేశించిన ఆర్డినెన్స్ మూడవ ఆర్డినెన్స్‌కూడా వెంటనే అమలులోనికి వచ్చింది.

ఆలోచనాపరుల పరిశీలన

ప్రజాస్వామ్య వ్యవస్థలో, సాంప్రదాయాలలో, పత్రికా స్వాతంత్ర్యంలో ఆసక్తివున్న ఆలోచనాపరులు, మేధావులు ఈ మూడు ఆర్డినెన్సులను సూక్ష్మంగా, సాకల్యంగా, విప్లవాత్మకంగా పరిశీలించడం సహజమే. ఆ విధంగా పరిశీలించడంలో ఆశ్చర్యం లేదు. 1975జూన్ 26వ తేదీకిముందు ఈదేశంలోని అనేక ప్రాంతాలలో విజృంభించిన ప్రజాస్వామ్య వ్యతిరేక అరాజకత్వానికి మన పత్రికలలోని మొదటి పేజీలలో ఏతాక శీర్షికలలో ఎంతటి ప్రాధాన్యం లభించినదో, ఆ ప్రజాస్వామ్య విరుద్ధ అరాచక, విచ్ఛిన్నకర, అసాంఘిక శక్తులకు, వారి కార్యకలాపాలకు ఈ పత్రికల వల్ల ఎంతటి ప్రోత్సాహం లభించినదో తాపకం ఉన్నవారికి ఈమూడు ఆర్డినెన్సుల ఆవశ్యకత సులభంగా అవగతమవుతుంది. ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం, సక్రమంగా, స్వేచ్ఛాయుతంగా జరిగిన ఎన్నికలలో ఎన్ని

(మిగతా 4వ పేజీలో)

నల్లని కొండలోయమైన ఎర్రని కోట
పరుచుకున్న పచ్చల్లాంటి అడివిలో
దంతంలాంటి 'పొణికి' కర్రను
నల్లని 'బావురాయి'తో బాదంరంగు చేతులు చెక్కి
ఎర్రని సెగలో వంచితే
సీతాకోకచిలుక చీర కట్టుకుని
చింతగుజ్జుతో వాటిని అతికి
గులాబీల సంతోషాన్నీ,
పట్టులోని జాలువారుతనాన్నీ
ఆకాశపు నీలిమనూ
కరగని చెరగని రంగుల హంగులతో వేస్తే
కళ్ళ ముందర నిలుస్తుంది రంగుల రాజ్యంగా
కొండపల్లి బొమ్మలుగా
అంతా రంగుల మయం



నెరోలాక్!
రంగు మన జీవితంలో ఒక సమగ్రమైన భాగం—నెరోలాక్

నూతనజీవితం నూతన బలం!

మీరు బలహీనతను కల్గివుంటే 21 సంవత్సరాల అనుభవంగల డాక్టర్ లాల్ (గవర్నమెంట్ రిజిస్టర్డు)ను స్వయంగా సంప్రదించండి. వీరు అన్నివ్యాధుల నుండి మిమ్మల్ని విముక్తుల చేస్తారు. మందులతోనే కాకుండా ఎలక్ట్రిక్ మెషీన్‌తో చికిత్సచేయగలరు. వేళలు: ఉదయం 8.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు ఆదివారం కూడా తెరచి వుండును.

లాల్ డిస్పెన్సరి

మూరిస్టు హోటల్ సమీపంలో తుల్జాభవన్ ఎదుట, కాచిగూడ. హైదరాబాద్-27

నిర్మ నిర్మ నిర్మ

స్వచ్ఛమైన తెలుపుకోసం

ఎల్లప్పుడు వాడండి

నిర్మ

వాషింగ్ పౌడర్

నిర్మ కెమికల్ వర్క్సు, అహమదాబాద్-23

ఆమోదిత అమ్మకం ఏజంటు:

హరియు ట్రేడర్స్

7-1-380/2, మూసాఖాన్ బజార్, మార్కెట్‌వీధి, సికింద్రాబాద్

ఫోన్: రెసిడెన్స్: 45892

(R-5857)

మీ అభిమానగుఱ్ఱాలు మళ్ళీ పందెంలో!

జింఖానా రేసులు

మలకపేటలో

1976 ఫిబ్రవరి 18వ తేదీ

బుధవారంనాడు ప్రారంభం!

ఆరు రేసుల పందెములు!

95 గుఱ్ఱాలు!

మరియు ఉల్లాసం తల్లించే అఫ్ సీజను అవకాశాలు!

జింఖానా రేసింగ్:—ప్రతి క్షణము ఉత్సాహపూరితమైనది!

Manju®

మోనో బ్లాకులు



ఎలక్ట్రిక్ మోటార్లు



IS:325

కపుల్ పంప్ సెట్లు



ఇంకా ఆయిల్ ఇంజనులతో తీర్చబడింది

మీరు ఎంపికచేసుకోవలసినది "మంజు" ఉత్పత్తులనే: క్వాలిటీలో ప్రముఖతనొందినది, నైపుణ్యానికి ఆధారపడతగినది.

వివరాలకు మా బ్రాంచిని సంప్రదించండి.

MANJU ELECTRICAL INDUSTRIES (PRIVATE) LIMITED

2140, HILL STREET (MAHANKALI STREET) SECUNDERABAD-500003.

HEAD OFFICE: COIMBATORE-641021

(OSR)

ద్రోహం

(8 వ పేజీ తరువాయి)

ఒక పాకలో కాలంగడుపుతూ ఆవచ్చే 80 రూపాయల జీతంలో నానాఅవస్థలు పడిసాగాడు. చెల్లెల్ని స్కూలు లో చేర్చాడు. మళ్ళీ ఆరేండ్లు గడిచాయి.

రవణ ఎనిమిదో కాసు చదువులోంది దుకాణంలో ఉద్యోగం పోయింది సింహాద్రికి. నష్టంవచ్చి దుకాణం మూసుకున్నాడు యజమాని. తినడానికి తిండిలేదు. ఎక్కడా పని దొరకలేదు. చెట్టుకింద గొడ్డు ప్రక్కన కూర్చుని వచ్చేపోయే సైకిళ్లకు మరమ్మతులు చేసేవాడు. కాని అది లాభంగా కనుపించలేదు. చెల్లెలికి పుస్తకాలు సరిగా కొనలేకపోయాడు. ఇంట్లో దీపం వెలిగించడానికి కిరసనీన్‌కూడా కొనుక్కునేందుకు చిల్లర డబ్బులు రోజూ వెతుక్కోవాల్సి వచ్చేది. తన చదువు అంతంత మాత్రం. స్కూలు ఫైనలు చదువుతుండగానే ఎల్లి పోవడంతో పరీక్షకుకూడా వెళ్ళలేదు,

ఆ రోజు బాగాగుర్తు.....

ఇంట్లోవున్న నాయుగు గిన్నెలూ అమ్ముడుపోయాయి. పాకభాడీచేశాడు. చేతిలో ఐదు రూపాయలకు మించిలేవు. అప్పటికి మూడు రోజులుగా సరిగా తిండిలేదు.

చెల్లెల్ని వెంటేసుకుని రోడ్డువెంట పడ్డాడు. ఎక్కేదుకాణం, దిగేదుకాణం, వర్కుషాపులు, ఆఫీసులు ..... ఎక్కడా పనిలేదు ఇద్దరికీ. పైగా చెల్లెలు రవణ వింత యవ్వనంలో వున్నది. అ మాయకురాలు. అన్నయ్యనే నమ్ముకున్నది.

వెంట వెంటే నడుస్తూ పోతున్నారు నీరసంగా అడుగులేస్తున్నారు. ఆకలి దహించివేస్తోంది.

"పద ..... నీకు పెద్దపెద్ద హోటల్‌లో భోజనం" అటు పైపు చూపిస్తూ అన్నాడు.

"వద్దన్నయ్యా.....నువ్వుతిన్నే... నాకు రెండు పండ్లు చాలు"

పాపం! ఎంతో పోషిక! అన్నయ్య మీద ఎంతో ప్రేమ. తను ఎన్నిలున్నా సరే.....అన్నయ్య కడుపు నిండా తినాలి.

"ఒద్దులే.....నామాటవిను..... నే రాత్రికి తింటాలే"

వత్తిడి చేశాడు. రప్పలేదు. రూపాయిన్నర టికెట్ కొనుక్కుని లోంచేస్తోంది లోపల.

ఇక మిగిలింది మూడు రూపాయల లోపే! సింహాద్రి ఆలోచిస్తున్నాడు గేటుదగ్గరనుంచుని. ప్రక్కనే బుక్ స్టాలులో దినపత్రిక వ్రేలాడుతోంది.

"భార్యను 500 రూపాయలకు వేళ్యాగృహాని కమ్మిన మనుడు"

మూడోసారిగా అలాంటి వార్త చూశాడు. షాక్ తగిలినట్లయింది. నిజానికి! రెండు మూడు సార్లు ఏదో భావం మనసులో చోటుచేసుకుంది ఇదివరలో చదివినపుడు.

"ఛీ...ఛీ..." అనుకున్నాడు.

దాహకలిగింది. చెల్లెల్ని ఆ వృత్తిలోకి దింపడమా!

"అమ్మకిచ్చిన మాటేమిటి?"

అందుకే సాహసించలేకపోయాడు.

ఇప్పుడు ఈ వార్త చూశాడు. పేపరుకొన్నాడు ఆసక్తితో. చదివాడు .....

"హుం..." అన్నాడు కొట్టువాడి వైపు చూపిస్తూ అవార్త. వాడూ అర్థం చేసుకొన్నాడు గాలోలు!

"ఈ రోజుల్లో అదేం లేదయ్యా ..... బిలే బిజినెస్‌లే.....ధైర్యం చెయ్యాలేగాని" వ్యాఖ్యానించాడు.

ఆశ్చర్యం కలిగింది సింహాద్రికి. మళ్ళీ ఎందుకో అదేభావం చోటు చేసుకున్నది.

ఈ సారి బలంగా.....

"పోనీ.....ఏం?"

మనసులో ప్రశ్నించుకున్నాడు.

"తప్పేమిటి?"

వాదించుకున్నాడు.

"ఇవాళ గడుస్తోంది ..... ఇక రేపెలా?"

బంగారు వడుతున్నాడు.

"అదే బకాయిపడివున్న పాక కూడా ఖాళీచేసిన తనకి రేపు మకాం ఎక్కడా? అసలు ఈ రాత్రి కెక్కడా? ఏ స్నేహితుడిని ఏ బందువును బ్రతిమాలుకోవాలి? అందులో వయసులో వున్న అందమయిన పిల్ల! చూస్తూ చూస్తూ ఏ అడవి తవిండ్లో పోట్లాడుతుంది?"

సింహాద్రి మనసు పరి పరి విధాల పోతోంది.

"పోటు ఇచ్చే ఇండ్లు తనకు తెలుసు! ఎందుకిస్తారో కూడా తెలుసు! కాని!

తల్చుకుంటే గుండెలు అదిరి పోతున్నాయి. వేరే మార్గం లోచడం లేదు. ఊరంతా రోజులు తరబడి తిరిగినా పని దొరకడం లేదు.

"ఇక రేపు దుర్భరం.....లాభం లేదు.....ఇవాళే ఏదో ఒకటి తేల్చేసు కోవాలి"

తెగింపు కొస్తున్నాడు.

"వదన్నయ్యా"

చెల్లాయి పిలిచేదాకా ఈలోకంలోకి రాలేదు. ఆ మె వొక్కసారి ఆపాద మస్తకం పరీక్షించాడు.

తెల్లబోతోంది రవణ.

"ఏంటది! అట్లా చూస్తావ్! పోయి నువ్వుకూడా తినిరా అన్నయ్యా మళ్ళీ రెండు గంటలయితే అయిపోతుంది"

ఎంతో బ్రతిమిలాడింది. ఒద్దని రెండు పండ్లు కొనుక్కొని అందులో మళ్ళీ ఒకటి చెల్లెలికిచ్చి రెండోది తను తిన్నాడు.

"ఒకబోట కెళ్దాం వస్తావా?"

అడిగాడు. వింగాలోచించింది రవణకి ఈ ప్రశ్న.

"ఎందుకు రానన్నయ్యా! నీతో పాటేగా నేనూ"

అమాయికంగా నవ్వుతూ అన్నది.

"తెలిసిన వాళ్ళింట్లో దిగనిడుస్తా .....నేనీ రాత్రి పూటెళ్ళి పనిచూసుకుని నీకు రాస్తా...అప్పుడొచ్చెయ్యి"

గావరాపడింది రవణ. నడుస్తూ ఆగిపోయింది.

"మంచివాళ్ళేనా అన్నయ్యా? ఆ ఇంట్లోవాళ్ళు?"

వయసులోవున్న. దిక్కులేని పిల్ల సహజంగా వేసే ప్రశ్నే అది.

"ఆ...బాగా చూస్తారే నిన్ను"

ధైర్యం చెప్పాడు. మళ్ళీముందుకు సాగాడు.

పార్కులో కూర్చున్నారు. ఆ విషయమే చాలా సేపు చర్చించుకొన్నారు. "ఏమో.....నాకు భయంగావుంది. నువ్వులేకుండా వుండడం కష్టం..... ఎప్పుడూ.....వొదిలి....."

చెల్లెలి ముఖంలోకి చూశాడు. కన్నీళ్ళు రాలుకుతోంది. తినకూ గుండెల్లో ఏదో తీవ్రమయిన పోటులా తగులుతోంది. కాని.....నిస్సహాయుడు!

రవణ మాట్లాడలేక పోతోంది. కళ్ళుతుడుచుకున్నది. "ఏం భయం లేదమ్మా ..... నీకేలోటూరాదు. నాక్కూడా కొడ్డిగా తల్చిస్తాడు. దాంతో వెళ్ళాగ్ వెళ్ళి ఏదోసం ప్రయత్నిస్తా. తెలిసిన వ్రేండున్నాడు"

నమ్మింది రవణ. ఇన్నాళ్ళు గారాబంగా చూసుకుంటున్న అన్నయ్యను గాక మరెవర్ని నమ్ముతుంది?

చీకటి పడింది. ఇద్దరూ లేచారు. రవణ వత్తిడి చేసింది భోంచేసి రమ్మని. సింహాద్రి భోంచేశాడు. చిల్లర పాచాలా మిగిలింది. ఇదే వాళ్ళకు మిగిలిన ఆస్తి.....

ఇద్దరూ నడుస్తున్నారు. వీధి మలుపులో సంచోమనిచెప్పి కొద్ది దూరం వెళ్ళి ఒక ఇంట్లో అడుగుపెట్టాడు. అంతవరకు చూసింది రవణ.

అరగంట గడిచింది. సింహాద్రి తిరిగి వచ్చాడు.

"వద.....వాళ్ళకంతా చెప్పాన్లే .....తీసుకు రమ్మన్నాడు."

ఏమిటోగా వుంది రవణకు. అర్థం గావడంలేదు. అనుమానాలొస్తున్నాయి. కాని వివరాలడిగితే విసుక్కుంటాడనియం. పైగా అడిగేదైనులేదు. పరిస్థితులలాంటివి.

"రా అమ్మాయి.....అయినవాళ్ళ ఇళ్లే.....మీ అమ్మ మాకు బాగా తెలిసినవనిపే" ఎంతో ఆప్యాయంగా పిలిచింది ఒక నడివయస్కురాలు.... ధైర్యం వచ్చింది రవణకు.

కాస్సేపు అన్నాచెల్లెలు మాట్లాడుకున్నారు వరండాలో—ఆ తరువాత లోపలికెళ్ళింది రవణ. ఎదురుగా లావుగా, పొడుగ్గావున్న 40 ఏండ్లమనిషి రావడం చూసింది. అతను రవణను ఒక్కక్షణం దీక్షగా చూశాడు. రవణ బెదురు చూపులు చూసింది. అతను వెంటనే బయటకొచ్చాడు. సింహాద్రి అతను కలసి ముందుకుసాగాడు.

15 వందల రూపాయలనోట్లు సింహాద్రి జేబులో పడ్డాయి. అంతే... తను మళ్ళీ వెళ్ళి గురించి ఎట్టించుకోలేదు. రెండేళ్ళయాక సినిమాపత్రికల్లో పోటో చూశాడు. వరపన పోటోలు చూశాడు. కాని సాహసం రాలేదు. వెళ్ళి చూడడానికి.

రవణ సినిమాల్లో చేరింది. శంకరం అనే అసామి కంట్రోలులో వున్నట్లు ఆ వార్తలద్వారా గ్రహించాడు. అతని వద్దవున్న డబ్బు అయిపోయింది. దురలవాట్లకు తగులేశాడు. శరీరం పాడయింది. చిల్లరగా ఏవో పనులు చేస్తూ కాలం గడిపాడు. ఇక గడవడం అసాధ్యమయిపోయింది. అతికష్టంమీద మరో రెండేండ్లు లాగాడు.

చేసిన ద్రోహానికి తప్పుకు కుమిలిపోయాడు. చిల్లెలి కాళ్లమీద పడదామని నిశ్చయించుకున్నాడు. గత్యంతరంలేక, అందుకే టికెట్ లేకుండా కూడా రైలెక్కి మద్రాసు చేరాడు. అడ్రసువెతుక్కుంటూ వస్తున్నాడు...

నాలుగేండ్లనాటి సంఘటన. చిన్నప్పటి విషయాలు తల్చుకుంటూ రవణ ఇంటి గేటుకు గజం దూరంలో ఒక ప్రక్కగా నుంచున్నాడు.

"దూరంగాపో" కసిరాడు గూర్ఖా.

బెదిరాడు సింహాద్రి. కొంచెం దూరంగా వెళ్ళి నిలబడ్డాడు.

కారు స్టార్టయింది. గూర్ఖా గేటు తెరిచాడు.

కారులో రవణ వెనుక సీటులో కూర్చున్నది. డ్రయివరుతప్ప వేరెవరూ లేరు. కారు గేటుదాటి మలుపు తిరిగింది.

"అవు డ్రయివర్!"

రవణ బంగారుగా అన్నది. ఆగిపోయింది. సింహాద్రివైపు చూసింది. మూడలేకపోయాడు.

కాని రవణ మాత్రం అతనికేసే చూస్తోంది. ఎంతసేపటికి వీలు లేదు. సింహాద్రి తలవంచుకున్నాడు. అశాభంగం కలిగింది. వెనక్కి తిరిగాడు. దకదక సాగిపోతున్నాడు.

కారు కదిలింది మళ్ళీ. సింహాద్రిని సమీపించింది. అతిమెల్లిగా నడుస్తోంది

"అన్నయ్యా ... ..."

అతనికి అమృతపుజల్లు కురిపించినట్లయింది ఆ పిలుపు. అర్థం వెనుకటి పిలుపే. ఏం తేడాలేదు.

కారు ఆగింది.

అతనూ ఆగాడు.

తలవు తెరిచింది.

"అన్నయ్యా ... రా ... ... ఎక్కు ... ... ఏమిటీ అవతారం"

ప్రేమానురాగాలు ఉట్టిపడ్డాయి ఆ పిలుపులో.

కలలో అనుకోలేదు అలా పిలుస్తుందని. నోటమాటరాలేదు సింహాద్రికి కళ్ళంట నీళ్లుకారుతున్నాయి. ప్రక్కనే కూర్చున్నాడు.

"నీ ... ఎందుకు ... ఇహనువెళ్ళక్కడికి వెళ్లనక్కరలేదు. నీ కెనిమిదందలు కావాలన్నా ఇస్తా ... ..."

చురుక్కుమంది సింహాద్రికి.

బహుళార్థ పథకం సింగూరు ప్రాజెక్టు

(8వ పేజీ తరువాయి)

నిజాంసాగర్ క్రింద అత్యధికంగా సాగయిన భూమివిస్తీర్ణం 2.17.643 ఎకరాలకు మించలేదు. అంతేకాక సాలుసరి వగటుసాగుబడి 2,05.807 ఎకరాలకు మించలేదు. అదేలా ఉండగా నిజాంసాగర్‌లో ఒండుమట్టివీర్పడి నీటి పరిమితి 12 పాయింటు 2 శతకోటిఘనపు అడుగులకుతగ్గిపోవడంవల్ల 1971-72లో అమహ్యమైన నీటికొరతఏర్పడి ఆయకట్టు రైతాంగం విశేష నష్టానికి గురైనారు.

సాగర్ రిమోడలింగ్ స్కీముక్రింద 9 కోట్ల రూపాయలఖర్చుతో తటుపుల ఎత్తు నాలుగున్నర అడుగులు పెంచడానికి ప్రయత్నం జరుగుతున్నది. అయినా దానివల్ల మరో 6 పాయింట్ 1శతకోటిఘనపుటడుగులనీరుమాత్రమే అదనంగా లభింతగలుగుంది. అంటే నిజాంసాగర్ ఆయకట్టు రైతులకు లభించే నీరు 18 పాయింట్ 3 శతకోటి ఘనపుటడుగులకు మించజాలదన్నమాట.

సింగూరు ప్రాజెక్టు తయారైతే నిజాంసాగర్‌లో ఒండ్రుమేటవేయడాన్ని అరికట్టడం జరుగుతుంది. అంతేకాక నీటి ఎద్దడి కాలంలో ప్రాజెక్టునుండి ఆయకట్టు రైతులకు నీటి పారుదల సౌకర్యం కలిగించవచ్చు. అందువల్ల నిజాంసాగర్ ఆయకట్టు వ్యవసాయం మరో నూరేళ్ళు నీటి కరువులేకుండా దినదినాభివృద్ధి చెందడానికి వీలుకలుగుతుంది. దీనివల్ల మెదక్ జిల్లాలోని ఘన్‌పూర్ ఆనకట్ట ఆయకట్టు పొలాలకుకూడా నిరఘాటంగా నీటి సరఫరా సౌకర్యం లభిస్తుంది.

ప్రాజెక్టు వివరాలు

సింగూరు ప్రాజెక్టు మట్టికట్టడం మొత్తం పొడవు 7800 మీటర్లు ఉంటుంది. ఎత్తు సుమారు 23 మీటర్లు దాన పెరంట్లువెళ్లడానికివీలుగావిర్మించే రోడ్డు వెడల్పు 5 మీటర్లు. రిజర్వాయిర్‌లో నీరు ఉండే భాగం విస్తీర్ణం 184 చదరపు కిలోమీటర్లు.

ఈ ప్రాజెక్టువల్ల మునిగిపోయే ప్రాంతం చాలా భాగం మనరాష్ట్రానికి చెందినదే. అలా మునిగిపోయే ప్రాంతంలో 16 గ్రామాలు కుడివైపున, 9 గ్రామాలు ఎడమ వైపున ఉన్నాయి. అవి కాక అటూ ఇటూ మరో 23 గ్రామాలు చొప్పున కూడా కొంతభాగం మునిగిపోతాయి.

ఈ దృష్ట్యా ముంపునకు గురిఅయే గ్రామాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పునరావాస సౌకర్యం కల్పిస్తుంది. ఆయా ప్రజల పట్టాభూములకు న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తుంది.

ఇలా నష్టపరిహారాలు చెల్లించడానికి ప్రాజెక్టు ప్రాంతంలో ఇతర పనులకు మొత్తం 25 కోట్ల రూపాయల మేరకు ఖర్చుఅవుతుందనీ మొత్తం ప్రాజెక్టు పైప్‌లైనుల నిర్మాణం 5 సంవత్సరాల కాలంలో 65 కోట్ల ఖర్చుతో పూర్తిఅవుతుందనీ అంచనా.

అయితే హైదరాబాద్ నీకిందరాబాద్ జనసంఖ్య 2000 నాటికి మొత్తం 32లక్షల మేరకు పెరిగిన నీటిసరఫరా కొరత ఏర్పడకుండనూ నిజాంసాగర్ ఆయకట్టు రైతుల నీటిపారుదల అవసరాలను శాశ్వతంగా తీర్చగలదిగానూ ఈ ప్రాజెక్టు రూపొందగల్గుతుందనడంలో సందేహంలేదు.

పూర్తి సూపనం పొందండి

అత్యంత విద్యుత్ పరికరాలతో పని చేయడమును, నరమండలం బలహీనత గలిగిన 30 నం॥ నుండి ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నాదరి (రిజిస్టర్డు)ని సంప్రదించి కొత్త తేజాన్ని ఆరోగ్యాన్ని పొందండి. కలుసుకునే సమయము: ఉ॥ 9.00 గం॥ నుండి 1.00 వరకు సా॥ 5.00 గం॥ నుండి 8.00 వరకు

రాయల్ డిస్పెన్సరీ

నవరంగ్ టాకీస్ ఎదుట, బాందాగ్‌రోడ్ హైదరాబాదు ఎ. పి.

డిస్పెన్సరీ ఆదివారములోజ పనిచేయును

కంటిపిల్లలకు దగ్గు, మలబద్ధకము అజీర్ణము ఆయాసు కరువొచ్చి ఉబ్బసము వంటిబాధలను నివారించుటకు సరియైన మందు అన్నిచోట్ల దొరుకును. ధర 0.45 పైసలు.

PRAVIN INDIA

గ్లైకోడిన్ పలె దగ్గులను కొట్టివేయగల గృహవైద్యం మరొకటి లేదు. దగ్గులను 4 స్థలాలలో—అనగా మెదడు, గొంతు, రొమ్ము, ఊపిరితిత్తులలో—ఎదుర్కొని శీఘ్రమే ఉపశమనాన్ని యిస్తుంది.

గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

గ్లాక్సోస్-డితో ఒకపొట్లా తాజాగా తయారు అవండి. తరచుగా మైకతీవి పీటలో, టీలో, కాఫీలో, పళ్ళ రసంలో, లేదా మామంతట మామే తీసుకోవచ్చును. మీకు రోజంతా సమతరమయ్యే జీవితం గడుపుతూ తట్టుకోవటానికి అది మీకు సహాయపడుతుంది. దీన్ని మీరు పొడుగ్గా నమ్మాన్నం తర్వాత తీసుకోండి.

శరీరాన్ని నిజమైన శక్తివంతం చేస్తుంది.

గ్లాక్సోస్-డి® గ్లాక్సోవారి వస్తువు

GCP/GL/33/Tel.

వెలను పంచీలుండండి.

గుణమును పరీక్షించండి.

పాయింట్

సబ్బు బట్టల అతి నాణ్యమైన

వెల పట్టి

పన్నులు చేటుకుంటతి చేటుకి వ్యత్యాసం ఉంటుగనుక ప్యాకింగ్ మీద మాపబడిన వెలకు పన్నులను చేర్చబడును. హైదరాబాదులో అమ్ముడు వెలలకు (పన్నులు చేర్చి) తగ్గింపు ఇవ్వబడును—శ్రేష్ఠమైన సబ్బు పౌడరుతో పోల్చదగు పాయింట్ అత్యధిక శుద్ధతనిచ్చుతోంది.

పాయింట్	780 గ్రాం	550 గ్రాం	200 గ్రాం
పౌడర్ వెల (పన్నులు లేకు)	8.90	6.80	2.63
మీరు అధికంగా చెల్లించవలసిన వెల (పన్నులు చేర్చి)	9.33	7.13	2.76

గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు

ఒక శ్రేష్ఠమైన ఉత్పత్తి